నమస్తే తెలంగాణ
పెద్దపల్లి
12 | కరీంనగర్, సోమవారం 28 ఏప్రిల్ 2025 | PEDDAPALLI

మంథని: సభకు వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

కరీంనగర్: సభకు వెళ్తున్న మహిళలు

కరీంనగర్: బస్సు పైకి ఎక్కి రజతోత్సవ సభకు శ్రేణులతో కలిసి కేబుల్ బ్రిడ్జి మీదుగా వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు చల్లా హరిశంకర్, నాయకులు

రజతోత్సవ సభకు కదిలిన దండు

రజతోత్సవ సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

ఎల్కతుర్తికి ఉప్పెనలా జనప్రవాహం

- అధినేత కేసీఆర్‌కు ఉమ్మడి జిల్లా బ్రహ్మరథం
- ఊరూరా గులాబీ జెండాలు ఎత్తి సభకు పయనం
- వేలాది వాహనాల్లో తరలిన రెండు లక్షల మంది జనం
- జాతరలను తలపించిన వరంగల్ దారులు
- దారిపొడవునా గులాబీ జెండా రెపరెపలు
- మార్మోగిన 'జై కేసీఆర్' నినాదాలు

కేసీఆర్ ప్రసంగంతో నయా జోష్‌లో శ్రేణులు

ఆది నుంచీ బీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా నిలుస్తున్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా, మరో చారిత్రక ఘట్టానికి వేదికైన ఎల్కతుర్తికి దండులా కదిలింది. బీఆర్ఎస్ ఆవిర్భవించి, 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం నిర్వహించిన రజతోత్సవ సభకు ఉప్పెనలా తరలింది. ఉదయం ఊరూరా పండుగ వాతావరణంలో గులాబీ జెండాలు ఎగురవేసి వేలాది వాహనాల్లో బయలు దేరగా, 'బండెనక బండి' అన్నట్టు దారులన్నీ వరంగల్ వైపే సాగాయి. దారి పొడవునా గులాబీ జెండాలు రెపరెపలాడగా, 'జై తెలంగాణ, జైజై కేసీఆర్' నినాదాలతో మార్మోగాయి. మధ్యాహ్నంకల్లా సభా స్థలికి చేరుకొని, సాయంత్రం వచ్చిన అధినేత కేసీఆర్‌కు నీరాజనం పట్టింది. భవిష్యత్ మనదేనని కేసీఆర్ చేసిన భరోసాతో నూతనోత్సాహం నింపుకొని వెనుదిరిగింది.

గంగాధర: వెంకటాయపల్లిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

జగిత్యాల: జెండావిష్కరించి నినదిస్తున్న బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు

కరీంనగర్: సభకు వెళ్లే ముందు నినదిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నాయకులు

పెగడపల్లి: సభకు బయలుదేరే ముందు పార్టీ జెండాను ఎగురేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): అడుగులన్నీ వరంగల్ వైపే పడ్డాయి. గులాబీ జెండాలు చేతబట్టి ఊరూవాడా ఎల్కతుర్తి సభకే కదిలాయి. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివారం సాయంత్రం ఎల్కతుర్తిలో నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం నుంచే కదిలారు. ప్రజలతో కలిసి పల్లెపల్లెనా పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ అవతరణ వేడుకలు జరుపుకొన్నారు. గులాబీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం బస్సులు, స్కూల్ బస్సులు, కార్లలో రజతోత్సవ సభకు కదిలారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నుంచి కరీంనగర్ మీదుగా ఎల్కతుర్తికి వెళ్లారు. పెద్దపల్లి వైపు నుంచి రాజీవ్ రహదారిపై మీదుగా వచ్చిన కార్యకర్తలు కేబుల్ బ్రిడ్జి మీదుగా, ఇటు సిరిసిల్ల, జగిత్యాల నుంచి వచ్చిన కార్యకర్తలు అల్గునూర్ వంతెన మీదుగా తరలివెళ్లారు. ఏ బస్సు చూసినా కిక్కిరిసిపోయారు. ముఖ్యంగా యువకులు పెద్ద సంఖ్యలో కనిపించారు. దారిపొడవునా గులాబీ జెండాలు ఊపుతూ, ఉత్సాహంగా పాటలు పాడుతూ, 'జై తెలంగాణ' 'జై కేసీఆర్' అంటూ నినాదాలు చేశారు. మధ్యాహ్నం 3గంటల వరకే సభకు చేరుకున్నారు. సాయంత్రం వరకు అధినేత కేసీఆర్ రాక కోసం ఓపికగా ఎదురుచూశారు. రాత్రి 7గంటలకు కేసీఆర్ సభా వేదికపైకి చేరుకోగానే చప్పట్లతో స్వాగతించారు. బీఆర్ఎస్ ఏర్పాటు, రాష్ట్రం కోసం సాగిన ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన, పదేళ్ల పాలన గురించి వివరించగా, అధినేత ప్రసంగాన్ని ఆద్యంతం ఆసక్తిగా విన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎంగడగుతూ.. మళ్లీ బీఆర్ఎస్సే వస్తుందంటూ భరోసా ఇవ్వడంతో నూతనోత్సాహంతో వెనుదిరిగారు.

పెద్దపల్లి : జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్

సభకు వెళ్తున్న వాహనాలు

వేములవాడ: ర్యాలీగా వెళుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని రూరల్: బస్సులో తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కరీంనగర్: బస్సు ఎక్కి వెళ్తున్న నగర నాయకులు, కార్యకర్తలు

గంభీరావుపేట: బస్సులో నినదిస్తున్న సముద్రలింగాపూర్ నాయకులు, కార్యకర్తలు

కరీంనగర్: బస్సులో నినదిస్తున్న రైతులు, నాయకులు

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో జెండా ఎగురేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పాల్గొన్న నాయకులు

ప్రజలు మోసపోయిన్రు

ఆర్టీసీ బస్సులో ప్రయాణం ఎంత నరకంగా ఉందో.. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కూడా అలాగే ఉంది. సరిపోను బస్సులు లేవు. దొరికిన బస్సు ఎక్కితే సీట్లు లేక మహిళలు శిఖలు పట్టుకునేలా సీఎం రేవంత్ చేసిండు. అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలందరూ మోసపోయిన్రు. ఏడాదిన్నర కాలంలోనే ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరక్తి పుట్టింది. అనవసరంగా కేసీఆర్‌ను దూరం చేసుకున్నామన్న ఆవేదన ఉన్నది. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా..? కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎప్పుడు తెచ్చుకుందామా..? అని ఎదురు చూస్తున్నరు.

- నీలం సుజాత, కొత్తపల్లి

కాంగ్రెస్‌కు వణుకు పుడుతున్నది

కాంగ్రెస్ పేరు వింటేనే ప్రజలకు ఈసడింపు వచ్చింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, దేవుడి మీద పెట్టుకున్న ఓట్లు నమ్మి ఓట్లు వేస్తే ఇప్పుడు ఆర్థికంగా లేమని సీఎం తప్పించుకున్నడు. కేసీఆర్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ పథకాలను పూర్తిగా స్థాయిలో అమలు చేయడంలేదు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. ఇలాంటి పార్టీకి బుద్ధి చెప్పడానికి నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి రావడంతో కాంగ్రెస్‌కు వణుకు పుట్టింది.

-కే కుమార్, మోత్కులగూడెం (జమ్మికుంట)

ప్రజలకు ధైర్యం చెప్పేందుకే సభ

రజతోత్సవ సభను ఒక ఇంటి పండుగలా ఎల్కతుర్తిలో జరుపుకొన్నం. 'భయపడద్దు మేం ఉన్నాం' అని సభ ద్వారా కేసీఆర్ ప్రజలకు ధైర్యం చెప్పిండు. సభ ముగిసే వరకు రాత్రవుతుందని, ప్రయాణం ఇబ్బంది అని చెప్పినా మహిళలు వినకుండా మా దేవున్ని చూసి ఆయన మాటలు వినాలని వచ్చిర్రు. కేసీఆర్ పాలనలోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నరు. కాంగ్రెస్‌ను నమ్మిన ప్రజలు నట్టేన మునిగిర్రు. ఇలాంటి ప్రభుత్వం మాకొద్దు. మా కేసీఆర్ సారే మాకు కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నరు.

-ఫాతిమామేరీ, హుజూరాబాద్



మభ్యపెట్టి గెలిచిన్రు

కాంగ్రెస్ పథకాల ఆశచూపి ప్రజలను మభ్యపెట్టి గెలిచింది. ఆ పార్టీని పాతాళంలో బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నరు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలను అన్నీ లేకుండా చేస్తున్నరు. పేదలకు పనికివచ్చే పథకాలు లేకుండా చేయడం ఎంతవరకు సమంజసం? రైతు భీమా లేదు. రైతుబంధు మొత్తం పడలేదు. తులం బంగారం లేదు. ఇంకా ఎందుకీ ప్రభుత్వం?

-శ్రీపతి రవీందర్, సిర్సపల్లి (హుజూరాబాద్)

మళ్లీ కేసీఆరే రావాలి

ప్రజలు కాంగ్రెస్ మాయమాటలు నమ్మి బీఆర్ఎస్‌ను ఓడించిర్రు. ఇప్పుడు తెలంగాణను తెర్లు చేసుకుంటున్నరు. మళ్లీ కేసీఆరే రావాలి. ఆయన వస్తేనే ఆగమైన బతుకులు మళ్లీ చిగురిస్తయి. ప్రజలంతా ఒక నిర్ణయానికి వచ్చిన్రు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై ఆగ్రహంతో ఉన్నరు. మళ్లీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌ను ఖతం పట్టిస్తం.

-గడ్డి అయిలయ్య, తిమ్మాపూర్